భారత ప్రభుత్వం

# యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ

# నెహ్రూ యువ కేంద్ర, విజయవాడ, ఎ.పి.

ఫ్లాట్ నెంబర్ 24, లక్ష్మీపతినగర్ కాలనీ, ఆటోనగర్ గేట్ ఎదురుగా, పటమట, విజయవాడ

## 2023-24 సం॥ నేషనల్ యూత్ వాలంటీర్ల ఎంపిక కొరకు దరఖాస్తులకై ఆహ్వానం.

భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూయువకేంద్ర, విజయవాడ వారి ద్వారా ఎన్టీఆర్ మరియు కృష్ణాజిల్లాలో 16 బ్లాక్‌లలో అనగా అవనిగడ్డ, మొవ్వ, మచిలీపట్నం, గుడివాడ, బంటుమిల్లి, పామర్రు, కంకిపాడు, ఉయ్యూరు, విజయవాడ, మైలవరం, జగ్గయ్యపేట, గన్నవరం, విస్సన్నపట, తిరువూరు, నందిగామ మరియు కంచికచర్ల బ్లాకులలో యువజన మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలయందు సేవాభావంతో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ యువకులు జాతీయ యువ స్వచ్ఛంధ సేవా కార్యకర్తలుగా పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. 1వ తేదీ, ఏప్రిల్, 2023 తేదీ నాటికి 18 నుండి 29 సంవత్సరములలోపు వయసు కలిగి, కనీసం పదవ తరగతి విద్యార్హత కలిగిన వారు అర్హులు. వాలంటీర్లుగా స్వచ్ఛంద సేవచేసే స్వభావం కలిగి వుండవలెను. రెండు సంవత్సరాల కాలమునకు గాను అనగా ది. 31-03-2025 వరకు ఈ నియామకం వుండును. ముఖ్యంగా యువజన సంఘాలు, మహిళామండళ్ళ స్థాపన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువజన చైతన్య సదస్సులు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, సామాజిక చైతన్య అంశాలు చేపట్టవలసివుంటుంది. కంప్యూటర్ అప్లికేషన్స్, ఆండ్రాయిడ్ మొబైల్ అప్లికేషన్స్, ఈ బ్యాంకింగ్, డిజి ధన్ వంటి అప్లికేషన్స్‌పై అవగాహన మరియు ఇతర సాంకేతిక ఉన్నత విద్యార్హత, అభ్యర్థులకు, మహిళా అభ్యర్థులకు, నెహ్రూ యువకేంద్ర అనుబంధ సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5,000/- రూపాయలు చెల్లించబడుతుంది. ప్రస్తుతం చదువుతున్నవారు, ఉద్యోగం చేస్తున్నవారు దరఖాస్తు చేయుటకు అనర్హులు. అభ్యర్థులు తప్పనిసరిగా కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లా వాసులై యుండవలెను. అభ్యర్థులు ఆన్‌లైన్ పద్ధతిన **www.nyks.nic.in** వెబ్‌సైట్ ద్వారా గాని వ్యక్తిగతంగా గాని దరఖాస్తు చేయవలసి ఉంటుంది. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ 09 మార్చి 2023, దరఖాస్తుల స్వీకరణ మరియు అభ్యర్థుల ఎంపిక నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ముఖ్యకార్యాలయ నియమావళికి లోబడి నిర్వహించడం జరుగుతుంది. **NYKS** వాలంటీర్ ఎంపిక ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. ఇంటర్వ్యూకి వచ్చేటప్పుడు దరఖాస్తు సమయంలో నింపిన దరఖాస్తు ఫారంతో పాటు అసలు అన్ని సంబంధిత పత్రాలతో పాటు ఫోటోకాపీ మరియు రెండు ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఛాయాచిత్రాలను తీసుకురావాలి. ఎంపిక కోసం ఇంటర్వ్యూకు సంబంధించిన సమాచారం ఇమెయిల్ మరియు SMS/ వాట్సాప్ సందేశం ద్వారా తెలియజేయబడుతుంది. **ఇది కేవలం స్వచ్ఛంద సేవ మాత్రమే ఉద్యోగం కాదు.** పూర్తి వివరాలకు జిల్లా యువజన అధికారి, నెహ్రూ యువ కేంద్ర కార్యాలయము, ఫ్లాట్ నెంబర్ 24, లక్ష్మీపతినగర్ కాలనీ, ఆటోనగర్ గేట్ ఎదురుగా, పటమట, విజయవాడ వారిని గాని లేదా **dyc.vijayawada@gmail.com** అనే **e-mail** ద్వారా కాని, **0866-2555828, 99663 57021, 94909 08517** ఫోన్ నెంబర్లను గాని సంప్రదించవచ్చును.

**సం/- సుంకర రాము**

**జిల్లా యువజన అధికారి,**

**నెహ్రూ యువ కేంద్ర, పటమట, విజయవాడ. సెల్ : 99663 57021**